# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 15 డిసెంబరు , 2024 | పేజీలు :08


## మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేసిన సమగ్ర శిక్షా ఉద్యోగులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం రోజు నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు నేషనల్ హైవే 44పై మోకాళ్లపై కూర్చొని నిరవధిక నిరసన సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ..సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేలు అమలు చేయాలని డియాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని లేద తక్షణమే పేస్కేల్ అమలు చేయాలన్నారు.కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అశోక్ బుసారం గంగాధార్,రాజారత్నం, ఆనంద్, అపర్ణ, ప్రతిభ, జ్యోతి, శ్రీదేవి,సాయినాథ్, వివేక్,రాజు,నాయక్,నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు
# నాణ్యమైన వసతి, భోజనం

### జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కొత్త డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనీ పాఠశాలను వంటగదినీ పరిశీలించి హాస్టల్ రోజువారీ డైట్ గైడ్ ను ఆవిష్కరించి, క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమొంటోలు అందజేసి విద్యార్థులు, పేరెంట్స్ తో కలిసి భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గురుకులాలు విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం, నాణ్యమైన వసతి సదుపాయాలు కల్పించాలని ఏర్పాటు చేయటం జరిగింది. కానీ ఏటా తరగతులు పెరగడం, విద్యార్థుల సంఖ్య పెరగడం వసతి సౌకర్యాలు సొంత భవనాలు లేక పోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన వసతి సౌకర్యాలు భోజనం కల్పించాలనే ఉద్దేశంతో 100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చల్గల్‌లో ఏర్పాటు చేయబోతున్నాం అని జగిత్యాల ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని 40 శాతం డైట్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రికి విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఎంపినీ కోరగానే జిల్లాకి నవదోయ పాఠశాల కూడా మంజూరు అయింది అని గుర్తు చేశారు. కాస్మోటిక్ చార్జీలు 75 నుండి 275 పెంచిన ముఖ్యమంత్రి ధన్యవాదాలు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ముఖ్యం. కొన్ని సమస్యలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందని పరిష్కరిస్తామని అన్నారు. 8 లక్షల మంది పిల్లలకు 480 కోట్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి, స్పెషల్ ఆఫీసర్ డా.నరేష్, ప్రిన్సిపాల్ చైతన్య, మాజీ సర్పంచ్లులు చెరుకుజాన్, గంగన్న, నాయకులు నక్క ఇంద్రయ్య, ఏలేటి రాజీ రెడ్డి, సత్తి రెడ్డి, పురీపాటి రాజీ రెడ్డి, చంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ, సుధాకర్, బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మధ్య మానేరు ముంపు గ్రామాల ప్రజల
# సమస్యల పరిష్కారానికి కృషి

### పేదలకు కొండంత అండగా సిఎం సహాయనిధి
### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ అర్బన్ మండలం చింతల్టాన గ్రామంలో మంజూరి అయిన 7 లక్షల 61 వేల విలువగల 19 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. అందులో భాగంగా రాజవ్ ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంచడం జరిగిందని ఉన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు 800 కోట్ల పైచీలుకు ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటీ నుండి ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్ఒసిల ద్వారా సుమారు 10 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనాడు మీ కష్టాల్లో పాలు పంచుకున్న ముంపు గ్రామాల ప్రజల సమస్యులు పరిష్కారానికి సంకేపల్లి గ్రామంలో రేవంత్ రెడ్డిను తీసుకురావడం జరిగిందన్నారు. అనాడు మన సమస్యల పరిష్కారానికి పొన్నం ప్రభాకర్, జీవన్ రెడ్డి, వంటి వారు అండగా ఉన్నారని గుర్తు చేశారు. గత నేల 20 తేదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ వచ్చిన సందర్భంగా ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశారు. ముంపు గ్రామాలలో పెండింగ్లో ఉన్న 3600 దరఖాస్తులకు కూడా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ముంపు గ్రామాల్లో రాబోవు రోజుల్లో పరిశ్రమలు తీసుకువచ్చిందకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

# న్యాయం కోసం, ప్రజల కోసం
# చట్టబద్ధంగా, చట్టానికి లోబడి పనిచేస్తాం

### సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** మేము న్యాయం కోసం, ప్రజల కోసం, చట్టభద్ధంగా చట్టానికి లోబడి పని చేస్తామని అల్లు అర్జున్ ఆయన ఏమైనా పొలిటికల్ పార్టీ లీడర్ కాదని అరెస్టు చేస్తే మేము ఎందుకు అభద్రత భావానికి గురవుతామని మీరే ద్వంద్వ నీతితో తెలంగాణ ఉద్యమ సమయంలో సినిమాలు విడుదల కాకుండా అడ్డుకుని రామానాయుడు, అన్నపూర్ణ, పద్మాలయ స్టూడియోలు లాక్కునే ప్రయత్నం చేశారని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి కేటిఆర్‌పై మండిపడ్డారు. శనివారం సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం నియంతృత్వ నిరంకుశ పరిపాలన కొనసాగించిన తీరును ప్రజలు గ్రహించి అప్రజాస్వామిక పరిపాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని అప్పటినుండి బిఆర్ఎస్ నాయకులకు అధికారం కోల్పోయి ఆగమాగం అవుతున్నారని అన్నారు. వారి అన్యాయులు అందిన కాడికి అందినంత దోచుకుంటూ ప్రభుత్వభూములను తమ సొంత ఆస్తులుగా భావించి దోచుకున్నారని విమర్శించారు. కేటిఆర్ హరీష్ రావు అధికారం కోల్పోయిన తర్వాత అభద్రతాభావానికి లోనై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందనే భయంతో చట్టం ముందు దోషులుగా నిలబడి ప్రజల ముందు తలదించుకోవాల్సి వస్తుందని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక్కొక్క తప్పుని బయటకు తీస్తే పీఠాలన్ని కదిలి అధికారులపై అబంధాలు వేస్తున్నారని అన్నారు. చట్టాలు ఎవరికి చుట్టాలు కాదని అల్లు అర్జున్ అరెస్టుపై నవ్విపోదురు గదా నాకేంది సిగ్గు అన్న చందంగా కేటిఆర్ మాట్లాడుతున్నాడని విమర్శించారు. కళలను మేము కూడా గౌరవిస్తామని అవార్డులు వచ్చినంత మాత్రానా చట్టానికి ఎవరూ అతిథులుగా కాదని ప్రపంచ వ్యాప్తంగా దేశాధిపతులు సైన్యాధిపతులు ముఖ్యమంత్రులు, మంత్రులు, గవర్నర్‌లు కూడా చట్టపరంగా చర్యలకు లోబడ్డ వాళ్లు ఎంతో మంది ఉన్నారని అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా పని చేస్తే మీరు మేము ఎవరూ అతిథులు కాదని, ఎవరైనా చట్టానికి లోబడి పని చేయాలని అన్నారు. అధికారులందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉన్నారని, చెప్పింది చేస్తున్నారని కేటిఆర్ మాట్లాడదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారం వచ్చిన రెండవ నెలలో రాజన్న పేట గ్రామంలో ప్రగతి ప్రాంగణాన్ని శంఖుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేశారని, ఆ శిలాఫలకాన్ని ఎవరో పగలగొడితే చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేస్తే ఇప్పటికి చర్యలు లేవని, ప్రజాస్వామ్య బద్ధంగా పని చేస్తున్నాం కాబట్టి వారి పనులు వారు చేసుకుంటారని సైలెంట్‌గా ఉన్నామని దోషులను సిసి పుటేజ్ ద్వారా గంటలో పట్టుకోవచ్చు కానీ ఇప్పటి వరకు పోలీస్ యంత్రాంగం పట్టుకోలేదన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని అధికారం ఉందని మేము విర్రవీగమని స్పష్టం చేశారు. మీ ప్రభుత్వంలో నియమించిన ఎస్పినే కొనసాగుతున్నారని మేము పోలీసు అధికారులను నియమించుకోలేదని అలా జరిగితే ఎంతో మంది అరెస్టు అయ్యేదని అలా మేము చేయమని అధికారులు కూడా విజ్ఞతతో పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గడ్డం నర్సయ్య, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈనెల 15, 16 లలో జరగనున్న గ్రూప్2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్‌రాజీవ్ గాంధీ హన్మంతు తెలిపారు. 15న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 16వ తేదిన కూడా అవే సమయాలలో రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని వివరించారు. జిల్లాలో మొత్తం 19854 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకనుగుణంగా మొత్తం 63 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతామని సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సాఫీగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.



# మోడల్ స్కూల్ సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం కేశవపట్నం మోడల్ స్కూల్‌ను శనివారం కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. మోడల్ స్కూల్ హాస్టల్‌ల నూతన మెనూను పరిశీలించి మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ రుచి చూశారు. అనంతరం విధ్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం విధ్యార్థుల కోసం నూతన మెనూను ప్రారంభించిందన్నారు. విధ్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మోడల్ స్కూల్‌లో చదువుతున్న బాలికల కోసం వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు షారుక్ నిజాముద్దీన్, ప్రశాంత్, సదానందం తదితరులున్నారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆటల పోటీలను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు దీపాలంకరణ పోటీలు, ఆటల పోటీలు, ఉత్తమ పర్యావరణ హిత గృహాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18 న మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు ఆటల పోటీలు, 19 న మధ్యాహ్నం 3:30 గంటలకు మహిళా ఉద్యోగులకు జి.యం. కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు, ఈ నెల 20 న ఉదయం 9 గంటలకు సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ ప్రాంగణంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు వెల్ బేబీ షో పోటీలు, అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక కమ్యూనిటీహాలు నందు దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వెల్ బేబీ షో పోటీలలో పాల్గొనేవారు డిస్పెన్సరీ కార్యాలయం నందు సంప్రదించి చిన్నారుల టీకాల కార్డు తో పాటు, ఉద్యోగి గుర్తింపు కార్డు అందజేసి నమోదు చేయించుకోవాలని కోరారు. ఉత్తమ పర్యావరణ హిత గృహాలంకరణ పోటీలలో పాల్గొను ఉద్యోగులు ఈ నెల 19 సాయంత్రం 5 గంటలలోపు జి.యం. కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు సంప్రదించి వారి పేరు, క్వార్టర్ వివరాలతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 23 న ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/వాంకిడి :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిడిఒ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని బాలుర బిసి హాస్టల్‌ను ఆయన సందర్శించారు. విద్యార్థుల వసతి గృహంలోని వంట గదిని, స్టాక్ రూమ్‌లోని సరుకుల స్టాక్, నాణ్యత పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం రోజువారిగా భోజనం అందించాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను గమనిస్తూ ఉండాలని సిబ్బందికి సూచించారు. అపంతనం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులకు 8 సంవత్సరాల తరువాత ఇప్పుడు డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని ఎదుగుతున్న పిల్లలకు పోషకాలతో కూడిన నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అదే విధంగా 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిందని అన్నారు. హాస్టలలో ఉండి చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంపిడిఒ వెంట హాస్టల్ వార్డెన్, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

# విద్యార్థులు పౌష్టిక ఆహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

**ప్రజాపక్షం/బైంసా :** విద్యార్థులకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.శనివారం బైంసా లోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్ డైట్ మేను ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వసతి గృహల్లో గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఇకనైనా ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మించాలన్నారు. ఎంజేపీలో ఉన్న సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు.అనంతరం బియ్యాన్ని,ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ జీవన్,నాయకులు సొలంకి భీమ్ రావ్,వెంగల్ రావ్,భోజన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టల్లో , గురుకులాలు , మైనారిటీ స్కూల్స్ , కాలేజీలలో మార్పులు తీసుకోచ్చేందుకు రూపోందించిన తెలంగాణ మైనారిటి ఇన్స్టిట్యూషనల్ ఎడ్యుకేషన్ స్కూల్ ,కాలేజ్ లో శనివారం మెట్ పల్లి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ కామన్ డైట్ మెస్‌ని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి హాస్టల్లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు, గంతంలో ఉన్న డైట్ చార్జీలు 40 శాతం ఉండేవి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచింది, పాఠశాలలో చదివే విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుంది, విద్యార్థిని, విద్యార్థులు, చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు నిరంతరం కష్టపడాలని ఏదైనా తమ లక్ష్యాలను చేరుకుని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు, ఈ సందర్భంగా ఎస్పీ , కిచెన్ ,క్లాస్ రూమ్స్, వాటర్ ప్లాంట్, వాష్ రూమ్స్, స్కూల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని వారి తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ భోజనం చేశారు, చీఫ్ మినిస్టర్ కప్ 2024 వివిధ ఆటల్లో గెలిచిన విజేతలకు బహుమతులను అందజేశారు, ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ ప్రన్సిపాల్ మోహన్, సిఐ. నిరంజన్ రెడ్డి, ఎస్ఐ లు , తదితరులు పాల్గోన్నారు,

# మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/తాండూర్ :** హైదరాబాద్‌లో జనవరి 5,6,7వ తేదీల్లో జరగబోయే అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఎఐడిఆర్‌ఎం) రెండవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. శనివారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నిర్మాణ బాధ్యులు దాగం మల్లేష్ మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికే ఈ మహాసభలు జరుగుతాయని జిల్లాలోని దళితులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్రీధర్, జిల్లా కార్యదర్శి దేవి పోశన్న, తాండూర్ సిపిఐ మండల కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/చొప్పదండి:** రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల అభ్యున్నతికి కృషి చేస్తుందని జువ్వాడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మెనూ చార్టును ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు గత ప్రభుత్వం సరిపడా మెస్ చార్జీలను అమలు చేయలేదని, డైట్ చార్జీలు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. అన్ని గురుకులాలలకు ఒకే చార్జీలు అమలు చేయడం అభినందనీయమన్నారు. గురుకులాల్లో చదువుకునే నిరుపేద విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి డైట్ చార్జీలను పెంచారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పేరెంట్స్ కమిటీ సూచనల మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ 25 లీటర్ల కెపాసిటీ గల రెండు గీజర్లను బహుకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వాతి, ప్రత్యేక అధికారి జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతి రావు, మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్‌రావు, కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు నిజానపురం చందు, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు మోహన్‌రెడ్డి, త్రిపాల్ సింగ్, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణ హరి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/బైంసా :** గత రెండు నెలల నుండి బైంసా మండలంలోని దేగాం గ్రామంలో వేర్వేరు కారణాలతో పదిమందికి పైగా ఆత్మహత్యలకు పాల్పడడం,వేర్వేరు కారణాలతో పలువురు మృతి చెందడంతో 12 మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు.అన్ని పేద కుటుంబాలు కావడంతో ఇంటింటికి వెళ్లి వారిలో మనోధైర్యాన్ని నింపి,నేనున్నానని భరోసా కల్పించారు.ఆత్మహత్యలకు కారణాలేంటో అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇల్లు,పింఛన్లు,మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఆయన తెలిపారు.గ్రామంలో ఆయన కాలినడక బాట పట్టి తిరిగారు. పేద కుటుంబాలకు పరామర్శించి,భరోసా కల్పించడం పట్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఎమ్మెల్యే పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు.పేద కుటుంబాలకు ఎమ్మెల్యే పటేల్ తన వంతుగా సహాయాన్ని అందించారు.పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట బిజెపి నియోజకవర్గ నాయకులు సొలంకి భీంరావ్,కుంటాల మండల నాయకులు వెంగల్ రావ్,స్థానిక నాయకురాలు బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు కో ఆర్డినేటర్ సిరం సుష్మ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఎల్లప్ప,నాయకులు కిష్టన్న,చంద్రకాంత్ పటేల్,భోజరాం పటేల్,పోల్కం సాయి, రాము, గంగాధర్, గణపతి, పోతయ్యా, రవి, గంగారాం,శారదా తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలి

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్, విద్యార్థులకు కార్పొరేట్ విద్యతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని మండల అధికారులు,నాయకులు అన్నారు. మండలంలోని స్వర్ణ ఆశ్రమ పాఠశాలలో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది అధికారులతో కలసి డైట్ చార్జీలు పెంచిన నూతన మెనూను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు పెంచిందని అన్నారు. విద్యార్థులు రేవంత్ రెడ్డి,సర్కార్ అందించిన ప్రోత్సహకాని అందిపుచ్చుకొని చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి స్వపక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు,ఎస్సై శ్రీకాంత్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగీత రాణి,హెడ్మబ్ల్యూఓ రాథోడ్ మంగిలాల్,రాజ్ కుమార్,పిల్ల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా గిరిజన అధికారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



**ప్రజాపక్షం/చెన్నూర్ :** గత నెల ప్రభుత్వం సస్పెండ్ చేసిన జిల్లా గిరిజన సంక్షస్త్రమ శాఖ అధికారి శాఖ మడావి గంగాధర్‌ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదివాసి మక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకొని సస్పెండ్‌ని ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. కోటపల్లి మండలం కావిరి కొత్తపల్లి గ్రామంలో ఆదివాసులు పోడు వ్యవసాయ చేసుకుంటున్న భూములను ప్రభుత్వం సింగరేణికి అప్పగించే కుట్ర జరుగుతుందని, దానిని ప్రభుత్వం వెంటనే మానుకోవాలని సూచించారు. అలాగే కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో ఆదివాసులు సాగుచేసుకుంటున్న భూములను మినరల్ డెవప్మెంట్ కార్పొరేషన్ వారు ప్లెక్సీలు, బోర్డులు పాతి ఆ భూములను స్వాధీనం చేసుకోవడం హేయమైన చర్య అని అన్నారు. కాబట్టి అట్టి భూములలో పనులను వెంటనే ఆపాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.రాష్ట్రంలో ఆదివాసిలపైన ఉన్నత వర్గాల వారు చేసే భౌతిక దాడులను అరికట్టాలని, అలాంటి వారిపై తక్షణమే ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటి కేసులు నమోదు చేయాలని కోరారు. అట్రాసిటి కేసుల్లో బాధితులకు పరిహారం సకాలంలో ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఆదివాసులకంటూ ఒక భవనం నిర్మించాలని, అలాగే జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద కొమురం భీం విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు బండి రమేష్, జిల్లా కోశాధికారి పెద్దల వెంకటేష్, జిల్లా సీనియర్ నాయకులు చెడంక మంతయ్య, దుర్గ్నే జైలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం



ప్రజాపక్షం/రామగిరి : పేద ప్రజలకు గత 11 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం గత టిఆర్ఎస్ ప్రభుత్వం మరియు ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొట్టూరి శ్రీనివాస్ పటేల్ అన్నారు. శనివారం రామగిరి మండలం సెంటనరి కాలనీ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొటుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పేద ప్రజల బతుకులు మారుతాయని నాలుగున్నర కోట్ల ప్రజలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సుదీర్ఘమైన తెలంగాణ సాధన కోసం పోరాటం చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల అయిన తర్వాత కూడా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వాలు తెలంగాణలో ఏర్పడ్డాయని ఉద్యమ పార్టీతో అధికారం చేపట్టి పది సంవత్సరంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకపోవడం బాధాకరం మరియు తర్వాత కాంగ్రెస్ పార్టీ అనేకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచిన రేషన్ కార్డులు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. కొత్తగా పెళ్లి చేసుకున్న వాళ్లు చాలామంది పేదవాళ్లు రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతుంటే పరిపాలన చేసే నాయకులు మాత్రం ఇవేమీ మాకు పట్టవు అన్నట్లు వారి స్వార్థ రాజకీయాల కోసం పనిచేస్తున్నారే తప్ప నిరుపేద ప్రజల కోసం ఆలోచన చేయకపోవడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.ఒకపక్క కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ కార్డు బియ్యం ఇస్తుంటే రేషన్ కార్డులు ఇవ్వడానికి వీరికి ఏమి ఇబ్బంది అని బిజెపి పార్టీ తరుపున ప్రభుత్వాన్ని ప్రశ్నించుచున్నామని ఇప్పటికైనా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటనరికాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## న్యూ కామన్ డైట్ మెనూ ఆవిష్కరణ

ప్రజాపక్షం/బైంసా :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన న్యూ కామన్ డైట్ మెనూ ఆవిష్కరణలో భాగంగా బైంసా పట్టణంలోని మైనారిటీ బాలుర పాఠశాల కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అతిథులు ప్రసంగిస్తూ డైట్ మెనూ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ప్రభుత్వం డైట్ చార్జీ లను 40 శాతం పెంపు,కాస్మోటిక్ చార్జీలు 200 శాతానికి పెంచటం జరిగిందని తెలిపారు.ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత చదువుల్లో రాణించాలని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ అవినాష్,సిఐ.గోపినాథ్,ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి,మున్సిపల్ వార్డు సభ్యులు ఫైజుల్ల ఖాన్,కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఎ జబ్బార్,వైస్ ప్రిన్సిపల్ సాయినాథ్ గంధం,కళాశాల,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం ఏఎస్పీ అవినాష్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక గణిత తరగతిని నిర్వహించారు.

## కస్బా ఉన్నత పాఠశాల ఎన్సిసి విద్యార్థులకు పథకాలు..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఆదిలాబాద్ ఎన్సిసి 32వ బెటాలియన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన వార్షిక శిక్షణ శిబిరంలో మంచి ప్రతిభ కనబరిచిన నిర్మల్ పట్టణంలోని కస్బ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పథకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు టీ.రాణి, అసోసియేట్ ఎన్సిసి అధికారి,ఫస్ట్ ఆఫీసర్ యాటకారి సాయన్న తెలిపారు.క్యాంపు ద్వారా పిల్లలకు శారీరక,మానసికంగా, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం పెరుగుతుందని సాయన్న తెలిపారు. 10 రోజుల క్యాంపులో భాగంగా నిర్వహించిన డ్రిల్ ఫిజికల్ శిక్షణ,సంస్కృతిక కార్యక్రమంలో పాఠశాలకు చెందిన బి.అక్షిత మొదటి స్థానంలో నిలిచిబంగారు పతకం, ద్వితీయ స్థానంలో నిలిచిన అలేఖ్య, అమూ ల్యకు సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్టిఫికెట్లు ప్రధానం తర్వాత ప్రధానోపాధ్యాయురాలు,ఎన్ సిసి అధికారి ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## దళిత గ్రామ రెవెన్యూ అధికా-రులకు న్యాయం చేయండి



ప్రజాపక్షం/నందిపేట్ : గత ప్రభుత్వం గ్రామరెవెన్యూ అధికారుల వ్యవస్థ రద్దు చేసిందని వారందరికి న్యాయం చేయాలని తెలంగాణ విఆర్ఏ జాయింట్ కమిషన్ శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం విఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి కొందరికి వేరే శాఖలలో సర్దుబాటు చేసిందని వారు ఎమ్మెల్యేకు వివరించారు. 61 సంవత్సరాలు ఉన్న వారిని రిటైర్మెంట్ చేసిందని వారి పిల్లలకు న్యాయంగా ఉద్యోగాలకు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం తిరిగి ప్రవేశ పెడుతున్న విఆర్ఏ వ్యవస్థలో న్యాయం చేకూర్చాలని వారు కోరారు.

## ఐకెపిలో అవకతవలపై మంత్రి శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలి



ప్రజాపక్షం/రామగిరి : మండలంలోని నాగేపల్లి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకలకు మంత్రి శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి జరిగిన అవకతవకలకు సంబంధించిన ట్రక్ షీట్లను, వే బిల్లులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రంలో ఉన్న కాంటాను ట్యాంపరింగ్ చేసి ఒక్కో బస్తాకు కిలో ఆరువందల గ్రాముల వద్దను దోచుకుంటున్నట్లు శుక్రవారం నిర్ధారణ అయినా ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదన్నారు. రైతులు నేరుగా దొంగతనాన్ని బయట పెట్టినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటే దీని వెనుక పెద్ద నాయకుల ఒత్తిడి ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. సీసీ తెచ్చిన వే బిల్లులో ఒక్కో లారీకి సుమారు ఆరు క్వింటాళ్లు తేడా ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని, మొత్తం వే బిల్లులు తీసుకురాకుండా వే బిల్లులు మాయం చేశారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ఒక్క వడ్లగింజ కూడా అదనంగా తూకం వేయకుండా పకడ్బందీగా అమలు చేస్తున్నామన్న మంత్రి శ్రీధర్ బాబు ఈ దోపిడికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల నుండి సుమారు 200 క్వింటాళ్లకు పైగా ధాన్యం దోపిడీకి గురైనట్లు పత్రికల్లో వార్తలు వచ్చినా, నేరుగా ఐకెపి జిల్లాస్థాయి అధికారుల పరిశీలనలో తేలినా ఇప్పటి వరకు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని, దీనిలో వాటాదారులు ఎవరెవరని ఆయన ప్రశ్నించారు. శ్రీధర్‌బాబు మాటలు నమ్మి రైతులు నిర్భందిగా ఉంటే వారిని నిలువునా దోపిడీకి గురిచేసిన వారిని ఎందుకు ఉపేక్షిస్తున్నారని, రైతులకు జరిగిన నష్టాన్ని వెంటనే తిరిగి ఇప్పించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. శ్రీధర్‌బాబు సొంత నియోజకవర్గంలో జరుగిన ఈ దోపిడీ ఒక్క నాగేపల్లిలోనే జరిగిందా లేక మంథని నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతుందా పూర్తిస్థాయి విచారణ జరుపాలని, దీనికంతటికీ శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శెంకేషి రవందర్, రైతు బంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు కొండవేన ఓదెలుయాదవ్, గాజుల ప్రసాద్, బుర్ర శంకర్‌గౌడ్, నాయకులు కాపురవేన భాస్కర్, దామెర శ్రీనివాస్, కొండవేన ప్రభాకర్, కొండవేన సుధాకర్ తదితరులు ఉన్నారు.

## విద్యాలయాలను దేవాలయాలుగా మారుస్తున్న సిఎం





ప్రజాపక్షం/మోర్తాడ్: విద్యాలయాలను దేవాలయాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి మారుస్తున్నారని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు అమలుపై శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి భాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్ డైట్ పోస్టర్, హ్యాండ్ బుక్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి మాట్లాడారు. ఎనిమిదేళ్లగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంలో గతంలో పాలకులు ఏ రోజు కూడా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచలేదన్నారు. దీంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందలేదన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం ఉన్నప్పుడే శారీరకంగా, మానసికంగా బలంగా ఉంటారని అప్పుడే విద్యాను సక్రమంగా అర్థం చేసుకొని బాగా చదవగలుగుతారన్నారు. దీనిని అర్థం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి డైట్ ఛార్జీలను పెంచారన్నారు. దీని ద్వారా 8లక్షల మంది ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ భూమన్న, ఏఎంసీ డైరెక్టర్లు మహిపాల్, రంజిత్, నవీద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడెం గంగాప్రసాద్, జిల్లా కార్యదర్శి గోపి, సీనియర్ నాయకులు లద్దు గంగాధర్, మోర్తాడ్ టౌన్ అధ్యక్షులు అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూమారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోజ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నీరజ్, అర్గుల్ రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ, ఎయిడ్స్ సుఖ వ్యాధులపై అవగాహన



ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల పట్ల రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో బోధన్ పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్, అనిల్ టాకీస్ రోడ్, రాకాసిపేట్ ప్రాంతాలలో డిజిటల్ డిస్ప్లే వాహనాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్లు రాజన్న మాట్లాడారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ, ఎయిడ్స్ సుఖ వ్యాధుల పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని వివరించారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ పరీక్ష చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్షను ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సోసైటీ సిబ్బంది బాలరాజు, అన్‌విత్ కుమార్, సావిత్రి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్అదాలత్‌లో 14357 కేసుల పరిష్కారం

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : నిజామాబాద్ డివిజన్‌లో మెగా లోక్ అదాలత్‌లో 14537 కేసులు పరిష్కరించబడ్డాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ జస్టిస్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నిర్వహించిన న్యాయ సేవాధికార సంస్థ డివిల్ ఎస్ఎలో వివిధ వ్యాజ్యాలకు సంబంధించిన కక్షిదారులకు సంబంధించిన కేసులు పరిష్కారం నోచుకోక ఉన్న 14537 కేసులో గాను ఎంవిఓపీ కేసులు 68 కాగా ఇట్టి కేసులకు అవార్డులు రూ.5 కోట్ల 68లక్షల 20 వేలు బాధితులకు అందజేశామన్నారు. బ్యాంకు కేసులైన 389 పరిష్కరించబడి రెండు కోట్ల 22 లక్షల 25 వేలు అవార్డు అమౌంట్, భూ సంబంధిత కేసులు 14 పరిష్కరించబడి ఇట్టి కేసులలో అవార్డు రూ.61,37,785లను సైబర్ క్రైమ్ కేసులు 39 పరిష్కరించబడి 304894 లకు అవార్డు రూపాయలను కక్షిదారులకు అందజేశామని ఒక ప్రకటన ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ జస్టిస్ పద్మావతి తెలిపారు.

## 108 వాహనంతో 'అంతర్గాం'కు ఊపిరి



ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో 108 అంబులెన్స్ వాహనం ఏర్పాటు చేయ డం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శనివారం పాలాభిషేకం చేశారు. మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ వాహనాన్ని ఇక్కడ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నందుకుగాను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుల సహకారంతో ఎమ్మెల్యే ఠాకూర్ రామగుండం నియోజకవర్గానికి కేవలం 5 నెలల కాలంలో అత్యధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేపడ్తున్నారన్నారు. 108 అంబులెన్స్ వాహనం స్థానికంగా లేక, దూరం నుంచి సకాలంలో రాలేక, వచ్చిన వెళ్లలేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. తక్షణ వైద్య చికిత్స అందించేందుకుగాను ఎమ్మెల్యే ఈ వాహనాన్ని ఏర్పాటు చేయడంతో మండలంలోని 20 గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి సత్యయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఇండిబెల్లి రవీందర్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల గోపాల్‌యాదవ్, అంతర్గాం స్పిన్నింగు, వీవింగు మిల్లుల జేఏసీ ప్రధాన కార్యదర్శి అంగరాల నర్సింహులు, టీపీసీసీ అనుబంధ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ మేడారం సాయిచంద్, నాయకులు దారవేని సాయికుమార్, బాలసాని అంజయ్యగౌడ్, ఘంటసాల నాగరాజు, కోల రమేష్‌గౌడ్, నాగమయ్య, బోకం రాజు, కాంపెల్లి వెంకటస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు ఎండి.ఫాతిమా, అప్పయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని మహ్మద్‌నగర్ మండల విద్యాశా ఖ అధికారి అమర్‌సింగ్ శనివారం సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన విద్యాలయంలో విద్యార్థుల కొరకు తయారు చేస్తున్న వంటలను పరిశీలించారు.వంటకు నా ణ్యమైన సరుకులను ఉపయోగించాలని, ఆహారం వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు వడ్డించాలని, వంట శాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం తదితరులున్నారు.

## విద్యార్థుల తల్లితండ్రులతో సమీక్ష

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మంలంలోని ప్రభుత్వ హాస్టల్‌లో చదివే విద్యార్థుల తల్లితండ్రులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థుల తల్లితండ్రులు భోజనం చేయడమే కాకుండా హాస్టల్‌ను కలియతిరిగి తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ప్రతీ విద్యార్థి పట్ల వ్యక్తిగత ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సూచించారు.

## తెలంగాణ మీసేవ ఫెడరేషన్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** తెలంగాణ మీసేవా ఫెడరేషన్ (టిజిజిఎంఎఫ్) కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గడ్డల సురేష్, ఉపాధ్యాక్షులుగా ఎ.లక్ష్మి నారాయణ, టి. కిరణ్, కార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా యాంసాని సంతోష్, సంయుక్త కోశాధికారిగా మతీన్, కార్యనిర్వహక సభ్యులుగా బి. రాకేష్, హన్మంతు, మొయినుద్దీన్,తదితరులను ఎన్నుకున్నారు.అనంతర ం ఎన్నికైన వారిని శాలువాతో సన్మానించా రు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా మీసేవా సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత



**ప్రజాపక్షం/ కాసిపేట :** బెల్లంపల్లిలోని రాంజీ గోండ్ అనాధ నిలయానికి ఓరియంట్ సిమెంట్ దేవాపూర్ యూనిట్ హెడ్ బాల గిరిధర్ ఆధ్వర్యంలో ఒక సంవత్సరానికి సరిపడ 2లక్షల 60 వేల విలువ గల నిత్యావసర సరుకులు శనివారం బెల్లంపల్లి ఆర్‌డిఒ హరికృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం హెచ్‌ఆర్ ఉమాశంకర్, లైజనింగ్ ఆఫీసర్ తిరుపతి, వెల్ఫేర్ ఆఫీసర్ సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనర్సింహాస్వామి కల్యాణ వేడుకల్లో పాల్గొనడం అదృష్టం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి కల్యాణ వేడుకల్లో పాల్గొనటం తన అదృష్టమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. శనివారం ధర్పల్లి మండలం మద్దుల్‌లో కోరిన వారికి కొంగు బంగారమైన మద్దుల్ శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి జాతర ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండే పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ప్రారంభం కాగా ధర్పల్లి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన సత్రం నిర్వహించగా భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. స్వామివారికి కళ్యాణ వేడుకలు నిర్వహించగా ఈ వేడుకల్లో స్వీకరించారు. స్వామివారికి కళ్యాణ వేడుకలు నిర్వహించగా ఈ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ అత్యంత పురాతనమైన మద్దుల్ శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొనటం తన అదృష్టమని, తాను దేవుని ఆశీర్వాదంతో ఎన్నికల ప్రచారం ప్రారంభించానని ప్రజల ఆదరణతో దేవుని కృపతో గెలిచానన్నారు. ఆలయ పునఃనిర్మాణానికి గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐదు లక్షల రూపాయల తన స్వంత డబ్బులను చందా ఇవ్వటం జరిగిందని అలాగే తాను కూడా 51 వేల రూపాయల చందా ఇస్తానని, ఎండోమెంట్ ద్వారా మరింత ఆలయ అభివృద్ధికి సహాయానికి ప్రయత్నం చేస్తానని ఆలయ పునఃనిర్మాణానికి అటవీశాఖ నుండి అవసరమైన అనుమతులు ఇప్పిస్తానన్నారు. అనంతరం నడిమి తండాలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయాన్ని, నవగ్రహాలను సందర్శించారు. తండా వాసులు ఆంజనేయ ఆలయాన్ని నిర్మించటం అభినందనీయమన్నారు. ప్రాజెక్టు రామడ్గు నుండి వర్షాకాలం పంటకు నీటిని విడుదల చేసి పంటలు బాగా పండాలని, రైతులందరూ ఆనందంగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నానన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు చెలిమెల శ్రీనివాస్, చెలిమెల నర్సయ్య, మిట్టాపల్లి గంగారెడ్డి, నడిమి తండా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డైట్ మెనూ ప్రారంభించిన ఎంఈఓ వెంకటరమణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** టిఎంఆర్‌ఎస్ జెసిజి3లో నూతన కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ అయేషా బూతుల్ నేతృత్వంలో నాథ్, ఖిరాత్‌తో కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా నిజామాబాద్ మండల విద్యాధికారి వెంకటరమణ విచ్చేసి ప్రారంభించారు. అనంతరం డైట్ మెనూ చార్ట్‌ను ఆవిష్కరించారు. కిచెన్, డైనింగ్ హాల్, ప్రోవిజన్ రూమ్, క్లాస్‌రూమ్స్, వెల్‌నెస్ రూమ్, నమాజ్ హాల్, వసతి గృహాల పరిశుభ్రత, క్యాంపస్ నిర్వహణను చూసి ఎంఈఓ ప్రశంసించారు. ధర్మపురి గర్ల్స్ త్రీ కళాశాలలో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నందుకు ఆయన ప్రశంసించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొనటంతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వార్డెన్ రేష్మబేగం పాఠశాల కళాశాల

## ఘనంగా ఆరట్టు మహోత్సవం



**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, గణపతి హోమం, గోపూజ, గజ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తిని అశ్వవాహనంపై వేములవాడ పురవీధుల గుండా కేరళ వాయిద్యములచే శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ధర్మగుండంలో అయ్యప్ప స్వాములు,అర్చకులు చక్రస్నానాన్ని నిర్వహించిన తర్వాత శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సన్నిధిలో అయ్యప్ప స్వాములు, అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ కొండ దేవయ్య, దేవరాజు యశ్వంత్ శర్మ, కన్వీనర్ కొండ కనకయ్య, కొండ నరసయ్య, కొండ లక్ష్మ ణ్, కొండ కృష్ణ, బొంగోని అంజయ్య గురుస్వామి, ప్రకాష్ గురు స్వామి,నాగుల శ్రీనివాస్ గురు స్వామి, పాల్గొని రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సాయంకాలం పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు,అయ్యప్ప స్వామి భక్తులు, భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## రాజీయే రాజమార్గం..



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** రాజీపడు కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని, రాజీయే రాజమార్గమని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి అన్నారు. శుక్రవారం వేములవాడ కోర్టులో ఏర్పాటు చేసిన జాతీయ మెగా లోక్ అదాలతో పాల్గొని రాజీపడు కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్ల తరబడి వివిధ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్న కక్షిదారులు లోక్ అదాలత్ ను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ రాజీపడదగిన అన్ని క్రిమినల్ సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులను లోక్ అదాలత్ లో సామరస్య పూర్వకంగా కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిపి పుప్పాల భాను కృష్ణ, లోక్ అదాలత్ మెంబర్స్ నాగుల సత్యనారాయణ, నక్క దివాకర్ న్యాయవాదులు పిట్టల మనోహర్, గొంటి శంకర్, బొడ్డు ప్రశాంత్ కుమార్, బొడ్డు గంగరాజు, నర్సింగరావు, బొజ్జ నరేష్, నాగేంద్ర బాబు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఆలోచించి ఓట్లు వేయాలి...

**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని సాయి కీర్తి కళాశాలలో శనివారం టిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజారాం యాదవ్ పట్టభద్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు పట్టభద్రులైన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న నియంత పాలనకు బుద్ధి చెప్పాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్‌ఎస్ అభ్యర్తిని బలపరిచి ఓట్లు వేసి గెలిపించినట్లయితే మండలిలో తన గొంతును పట్టభద్రుల పక్షాన వినిపిస్తారన్నారు. ప్రయివేటు కళాశాలలకు రావలసిన ఫీజు రీయంబర్స్‌మెంటు బకాయిలు విడుదల చేసేందుకు పోరాడుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, గత ముఖ్యమంత్రి కెసిఆర్ కంటే పాలన మంచిగా చేస్తాడని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎన్నుకుంటే ప్రజలను, రైతులను, నిరుద్యోగులను, ఉద్యోగులను అన్ని వర్గాల ప్రజలను మోసగించారన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు ఆలోచించి ఓటు వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ షేక్ జుబేర్, నాయకులు మోచి గణేస్, సాయిబాబా, రమేస్, యాదవ్, కళాశాల ప్రిన్సిపల్ మైసయ్య, అనిల్, రాజు, ఖలీల్, హైమద్, సాయిలు, నర్సాగౌడ్, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిప్యూటీ తహసీల్దార్ సరిత అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని మైనార్టీ గురుకుల పాఠశాల బాయ్స్ 2ను సందర్శించారు. స్టోర్‌రూమ్‌ను తనిఖి చేసి ప్రోవిజన్లు, బియ్యం, వంట గది విషయాలను తెలుసుకున్నారు. కిచెన్ లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం కొత్త యూనిఫాం, మెనూ చార్ట్‌ను ఆవిష్కరించి ఎస్ఒపి హ్యాండ్బుక్ని విడుదల చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు పోషకాహార ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు కృషిచేస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులు, సిబ్బందితో కలిసి భోజనం చేశారు. క్యాంపస్‌లోని నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా స్థాయి సిఎం కప్ విజేతలకు మెమెంటోలను పంపిణి చేశారు. ఆమె వెంట ప్రిన్సిపల్, సిబ్బంది ఉన్నారు.

## కుంటాల ఆదర్శ పాఠశాల హాస్టల్‌ను సందర్శించిన సిఐ

**ప్రజాపక్షం/కుంటాల :** విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిచే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది.కుంటాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల హాస్టల్ ను శనివారం బైంసా రూరల్ సీఐ నెలు,ఎస్సై బాస్కరాచారి సందర్శించారు.విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోని గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం హాస్టల్ చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే బిసి హాస్టల్ లో డి.ఎల్.పి ఓ సుదర్శన్ సందర్చించి విద్యార్థులు,తల్లిదండ్రుల తో కలిసి భోజనం చేసి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ మురళి,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల లారీ బోల్తా : డ్రైవర్‌కి స్వల్ప గాయాలు..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలం ఇక్బాల్ పూర్ గ్రామ శివారులో వడ్ల లారీ బోల్తా పడింది.ఖానాపూర్ పట్టణంలో మార్కెట్ యార్డ్ నుండి పట్టణానికి చెందిన లారీ 640 బస్తాల వడ్లు నింపుకొని ఖానాపూర్ నుండి బైంసా రైస్ మిల్‌కు వెళ్తున్న వడ్ల లారీ నిర్మల్ నుండి ఖానాపూర్ మధ్యలో నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్నవి.పక్కనే వేసిన వన్ వే రోడ్డు సరిగా లేక బరువు ఎక్కువ ఉండి పక్కనుండి వెళ్తుండగా ఇక్బాల్ పూర్ సమీపంలో బోల్తా పడింది.అందులో ఉన్న డ్రైవర అమీర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి.అతనిని ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు.రోడ్డు తొందరగా పూర్తి చేయాలని అటుగా వెళుతున్న వాహన చోదకులు కోరారు.

## పెద్దపల్లిలో టేబుల్ టెన్నిస్ పోటీలు

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఈనెల 16 సోమవారం నాడు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమెన్స్, మెన్స్,బాల బాలికలకు 11, 13,15,17,19 సంవత్సరాల విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్, కార్యదర్శి బొల్లి సత్యనారాయణ తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు వర్జినల్ ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకావాలని అన్నారు.ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ చివరి వారంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.



## కామన్ డైట్ లో పాల్గొన్న అధికారులు

**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గురుకులాల్లో కామన్ డైట్ ప్రోగ్రాంలో ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య, తహశీల్దార్ ఏంఏ ఫారూఖ్ లు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో పాల్గొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందిస్తుందని, విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు కూడా పెంచిందన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, ప్రిన్సిపల్ సంధ్యారాణి, గిర్ధావర్, ఏఎంసి డైరెక్టర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలి

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చక్రపాణి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మ్యాన రవి, టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుమాల రామనాథ్ రెడ్డిలు సందర్శించి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రధాన డిమాండ్లు పే స్కేల్, జీవిత భీమా, హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన ఏసిపి



ప్రజాపక్షం/వీణవంక: వీణవంక మండలంలోని చల్లూరు ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్‌ను ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, ఎంఈవో శోభారాణితో కలిసి కాగడా వెలిగించి క్రీడలను ప్రారంభించారు. సంధర్భంగా ఏసిపి శ్రీనివాస్ జి మాట్లాడుతూ క్రీడలతో విధ్యార్థులకు, యువకులకు మానసిక శారీరక దృఢత్వంతో పాటు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పాఠశాలల్లో క్రీడలు నిర్వహించడానికి చాలా చోట్ల మైదానాలు లేవని, ఉన్న చోట సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్, గంజాయి మత్తులో విధ్యార్థులు, యువకులు జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వాటికి దూరంగా ఉండి ఉత్తమమైన చదువులు చదువుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరు ఓటమిని క్రీడాస్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీ దుల గుండా విధ్యార్థులతో కలిసి పోలీసులు ఉపాధ్యాయు లు ర్యాలీగా తిగిరి డ్రగ్స్, గంజాయిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల సిఐ కిషోర్, వీణవంక ఎస్ఐ తిరుపతి, విద్యాసంస్థల డైరెక్టర్ జాన్ థామస్, ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు ,పిఈటీలు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

* కాస్మోటిక్ కామన్ డైట్ చార్జీల పెంపు హర్షణియం
* కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్.

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. శనివారం స్థానిక కేసి క్యాంపులో మహాత్మా జ్యోతిరావు పూలే, మైనార్టీ గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు, కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్దంగా ఉంటుందని విద్యార్థుల సమస్యలను నేరుగా మా వద్దకు తీసుకురావాలని కోరారు. విద్యారంగ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్త శుద్దితో ఉందని, ప్రభుత్వం వచ్చిన వెంటనే వైద్య, విద్య రంగానికి అధిక నిధులు కేటాయించామని అన్నారు. విద్యార్థుల బోజన సదుపాయం విషయంలో గత ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని, డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంపు చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. అనంతరం వసతి గృహాల్లో ని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను ఆయనపరిశీలించారు. అలాగే మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల పాఠశాల విద్యార్థినిలు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గురుకులలాకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుంది

### రాష్ట్ర అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్




**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎన్నో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుందని, గురుకుల పాఠశాలలపై జరిగే అసత్య ప్రచారాలను విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మవద్దని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, రాష్ట్ర అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్లు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్‌తో కలిసి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో శనివారం ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాలలో డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపుపై ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డైట్, కాస్మోటిక్, ఛార్జీలను ప్రస్తుత ప్రభుత్వం ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచి ఇచ్చిందన్నారు. పేద విద్యార్థుల అవసరాలను గుర్తించిన ప్రభుత్వం వారికి మరింత సహాయ పడాలనే ఉద్దేశ్యంతో ఈ చార్జీలను పెంచిందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రమేష్‌తో కలిసి ఆయన డైట్ మెను ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్, ఇన్‌ఛార్జి ఎంఈఓ జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సాయిలు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆది కోటేశ్వరరావుకు భారత్ పురస్కారం అవార్డు ప్రదానం



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా వైస్ చైర్మన్ సుల్తానాబాద్ మండలం గర్రపల్లి గ్రామానికి చెందిన ఆర్.జి టూసి హెచ్ పి ఐ ఎన్ టి యు సి నాయకుడు ఆది కోటేశ్వరరావు జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా భారత్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను హైదరాబాద్ కింగ్ కోటిలోని తెలంగాణా. సారస్వత పరిషత్ లో తెలంగాణా రాష్ట్ర చైర్మన్ డా.. లోయపల్లి నర్సింగ్ రావు, డా. మార్గం విజయ్ పటేల్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విశిష్ట సేవలు అందించిన పలువురికి భారత్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జాతీయ ఎస్సీ కమీషన్ ముంబర్ జె. రాములు, తెలంగాణా రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బి. ఎన్. రాములు, ప్రముఖ సైకాలాజిస్ట్ మరియు హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మ కమలాకర్, తెలంగాణా హైకోర్టు న్యాయవాది రమేష్ కదారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సోషియల్ జస్టిన్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిదాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డా.జి హన్మ గౌడ్, సౌత్ ఇండియా వైస్ చైర్మన్ డా.జూపెల్లి తిరుమల రావు, డా. సంపత్ గౌడ్, తెలంగాణారాష్ట్ర వైస్ చైర్మన్ డా. కస్తూరి లక్ష్మి రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ దత్తం గౌడ్, షేక్ సత్తార్, రాష్ట్ర ఉమెన్ వైర్మన్ పూదరి రాజేశ్వరి, రాష్ట్ర డైరెక్టర్ మాలేపు నారాయణ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ మధుకర్, రాష్ట్ర ఆర్టిఐ సెల్ చైర్మన్ కే నారాయణ తో పాటు సుమారు 300 మంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ నూతన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. జైనా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సొల్ల నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బంకుకు ఎమ్మెల్యేతో పాటు డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ సహకార సంఘం పక్షాన పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంఘం పరిధిలోని రైతులకు ఎత్తిపోతల పథకం సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రూ.లు రెండు లక్షల రుణమాఫీ కాని వారి జాబితాను సంబందిత అధికారుల ద్వారా తెప్పించుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఏఎంసి చైర్పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మ ణ్, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, నాయకులు ఎస్. దినేష్, సొల్ల భీమయ్య, పులిశెట్టి మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య ధోరణిలో విద్యుత్ సిబ్బంది..

**ప్రజాపక్షం/ముధోల్ :** మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంగా పని చేస్తోంది.దీనికి నిదర్శనమే మండలంలోని రాంటేక్ గ్రామంలో పలు ఇళ్లకు ఇచ్చిన విద్యుత్ కనెక్షన్లు,వంగి ఉన్న విద్యుత్ స్థంభం నుండి కొండిలుగా వేసి మీటర్ లకు కనెక్షన్ లు ఇచ్చారు.గత ఎన్నో రోజులుగా స్థంభం ఇలానే ఉన్న ఇక్కడ విధులు నిర్వహించే లైన్ మెన్ చూసి చూడనట్టుగా ఉంటాడని గ్రామస్తులు వాపోతున్నారు.ఇలా నిర్లక్ష్యంతో విధులు నిర్వహిస్తే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడినట్టే.అంతే కాకుండా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కల తీగలు ఒక వలయంలా ఏర్పడి ఆ ట్రాన్స్ ఫార్మర్ కనబడని పరిస్థితిలో ఉంది.ఎవరైనా అనుకోకుండా ట్రాన్స్ ఫార్మర్ పరిసర ప్రాంతాల వద్దకు వెళ్తే వారి ప్రాణాలకు ముప్పే.ఇదే విషయం మండల ఏఈ శ్రీకాంత్ ను అడగగా ప్రదేశానికి వెళ్లి చూసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## ఘనంగా జ్ఞాన సరస్వతి శోభాయాత్ర



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో రథంపై జ్ఞాన సరస్వతి లక్ష్మీ దేవి, లలితా దేవి అమ్మవార్లను అలంకరించి శోభాయాత్రను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ ఈ శోభాయాత్రను ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ బాష్యం నవీన్ కుమార్లు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల శాఖ అధ్యక్షుడు గుర్రం ఆనందరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుల్యాల లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్, కోశాధికారి దేవానంద్, కరస్పాండెంట్లు తమ్మడి కనకరాజు, నాగోతు వినోద్ కుమార్, కడారి రవికుమార్, ఒడ్నాల స్వప్న, నాగరాజు, గంగయ్య, కుర్మాచలం రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడిగా అజయ్



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని చర్లపల్లి (ఆర్) గ్రామంలో బిజెపి పార్టీ నూతన బూత్ కమిటీని నియమించింది. నూతన బూత్ అధ్యక్షునిగా అమిరిశెట్టి అజయ్ ని మండల ఎన్నికల ఇంచార్జి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన బిజెపి నాయకులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, జిల్లా నాయకులు ఎట్టపు కనకయ్య, పుల్కం లక్ష్మ ణ్, రేండ్ల శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, ప్రశాంత్, వినయ్ సాగర్, అక్షయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో రాష్ట్ర అభివృద్ధిలో వెనుకబడింది

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 9వతేదిన ఆవిష్కరించిన విగ్రహానిన తెలంగాణ తల్లి అనడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు బిఆర్ఎస్ నేత, న్యాయవాది జెడి సుమన్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత చరిత్రను తుడిచేయాలని చూసే వారు చరిత్ర హీనులుగా మిగిలి పో తారని అన్నారు. వట్టకోట అల్వారు స్వామి, దాశరథి తెలంగాణ తల్లి ప్రతిరూపా న్ని తమ కవితలు, రచనల్లో తెలిపారని గు ర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇ చ్చిన హామీలన్నీ నెరవేర్చాలని లేని యెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని,ఇలానే పాలనను కొనసాగించి కాలక్షేపం చేయా లని చూస్తే మీరు చేసే వికృత చేష్టలకు బిఆ ర్ఎస్ పార్టీ అడుగడుగునా అడ్డు కట్టలు వే సి ప్రశ్నిస్తూనే ఉంటుందని హెచ్చరించా రు.



# రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :** మండల కేంద్రంలోని ఎల్కపల్లి ప్రధాన చౌరస్తా దుకాణాల వద్ద గల రోడ్డుపై ఇండ్ల నుంచి మురుగునీరు పారుతుంది. దీంతో బాటసారులు, ప్రయాణికులు, ఆ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతోనే రోడ్డుపై నీరు వస్తుందని వాటితో దోమల బెడదతో రోగాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. మురుగు నీరు రోడ్డుపై పారి బాట సారులకు, వాహనదారులకు రాపోకలకు ఇబ్బందిగా మారిందని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మరమ్మతులు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# దొంగను పట్టుకున్న ఆర్‌టిసి పోలీసులు

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** పట్టణ కేంద్రంలోని నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ఆర్మూర్ కొత్త బస్టాండ్‌లో ఆర్మూర్ నుంచి అనిత అనే మహిళ బిచ్కుంద వెళ్లడానికి బస్సు ఎక్కుతున్న క్రమంలో డొంకేశ్వర్ గ్రామానికి చెందిన భూమ అనే మహిళ అనిత యొక్క పర్సు, ఫోన్ దొంగిలించింది. దొంగతనాల విషయంలో అప్రమత్తంగా ఉన్న పోలీసులు చాకచక్యంగా దొంగతనం చేస్తున్న భూమా అనే మహిళను పట్టుకొని దొంగిలించిన సొత్తును బాధితురాలికి అందించారు. చాకచక్యంగా పట్టుకున్న ఆర్‌టిసి సెక్యూరిటి కానిస్టేబుల్ ఎన్.రాజశేఖర్, సిహెచ్ ప్రశాంత్‌లను పలువురు అభినందించారు.

# ఓ.సి.పి-2 ఉపరితల గనిలో వార్షిక భద్రతా పక్షోత్సవాలు



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని రామగుండం3 ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య, సభ్యులు పర్యటించారు.వారికి ముందుగా ప్రాజెక్ట్ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారుగత ఏడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతి (రోలింగ్ షీల్డ్) ను అందజేసి అభినందించారు. అదేవిధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. తదుపరి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహణ కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం గని లోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు.కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, సేఫ్టీ ఆఫీసర్ ఆసీఫ్ యాసిన్, తనిఖీ బృందం సభ్యులు షేక్ మిన్హాజుద్దీన్, వీరన్న, ఎల్.దయాకర్, యం.ప్రసాద్, పి.ఆదినారాయణ, యం.మురళికృష్ణ, యం.డి.మొహిద్దిన్ సాధిక్, ఆర్.వేంకటేశ్వర్లు, కత్తులరాజు, పిట్ సెక్రెటరీలు కె.వెంకటస్వామి, ఆర్.మనోహర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కామన్ డైట్‌తో విద్యార్థులకు పౌష్టికాహారం..

- డైట్..కాస్మొటిక్ చార్జీలను పెంచిన ప్రభుత్వం
- జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు



**ప్రజాపక్షం/మంథని:** రెసిడెన్సియల్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ ప్రోగ్రాం ప్రవేశపెట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణు అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని బీసీ బాలికుల గురకుల పాఠశాల, మైనార్టీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల, సోషల్ వెల్ఫేర్, ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహాలను మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్‌రెడ్డితో కలిసిఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెనునూ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రభుత్వం దృఢనిశ్చయంతో అడుగులు వేస్తోందన్నారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటేనే విద్యార్థుల దేహధారుఢ్యం, మేదస్సుఎదుగుదల నమోదు అవుతుందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన అన్నారు. రెసిడెన్సియల్ పాఠశాలల్లో చదువుకునే 3నుంచి7వ తరగతి విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330లకు, 8 నుంచి పదో తరగతి చదువుకునే విద్యార్థులకు రూ.1100ల నుంచి రూ.1540, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు రూ.1500ల నుంచి రూ.2100లకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని, అలాగే కాస్మొటిక్ చార్జీలను పెంచినట్లు ఆయన తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు వైద్యులను సంప్రదించి అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పిచేందుకు యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందని ఆయన తెలిపారు. గురుకులాలకు గ్రీన్ చానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించినా ఉపేంక్షించేది లేదన్నారు. పాఠశాలల్లో అపరిశుభ్రత లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇంట్లోపిల్లలను తల్లిదండ్రులు ఎంత బాధ్యతాయుతంగా చూసుకుంటారో అదే విధంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులను బాధ్యతగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య,కౌన్సిలర్‌లు చొప్పకట్ల హన్మంత రావు,కుర్ర లింగయ్య,వీకే రవి, డీఎల్‌పీఓ సతీష్, ఎంపీఓ శేషయ్యతో పాటు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**ప్రజాపక్షం/జైనూర్ :** మంత్రి సీతక్క సమక్షంలో శనివారం సిర్పూర్ యు, జైనూర్ మండలాలకు చెందిన పలువురు బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మంత్రి సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో బిటి రోడ్ శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా మంత్రి సమక్షంలో పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు కోట్నక దౌలత్, బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి సలామ్, లక్ష్మి బాయి, సిర్పూర్ యు మాజీ సర్పంచ్ ఆత్రం మినా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆత్రం జాలిమ్ షా, కమల బాయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్, ఖానా పూర్ ఎంఎల్‌ఎ వెద్మ బొజ్జు, పార్లమెంట్ ఇంచార్జి సుగుణ, ఆసిఫాబాద్ మాజీ ఎంఎల్‌ఎ ఆత్రం సక్కు, డిసిసి విశ్వప్రసాద్, జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ విశ్వనాథ్, మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్, ఆడే అమృత్, పెందూర్ ప్రకాష్, కుమ్ర శంకర్,హైదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆరట్టు పూజలో ఆది



**ప్రజా పక్షం /వేములవాడ టౌన్:** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రంలోని తిప్పాపురం ప్రాంతంలో గల హరిహర పుత్రుని ఆలయంలో శనివారం ఆరట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వామి ఆల యంలో జరిగిన ఆరట్టు ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సం దర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శించుకున్నారు. ఆది శ్రీనివాస్ కు ఆల య అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరిపై అయ్యప్ప స్వామి దీవెనలు ఎల్లవేళలా ఉంటూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడిపంట బాగుండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో మహారత్తు మహా ఆరట్టు ఉత్సవం జరిగింది గుర్రాల బగ్గిపై స్వామివారిని ఊరేగించారు వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. స్వామివారి ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాపాల్గొన్నారు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆరోగ్యం , ఎదుగుదలపై ప్రభుత్వ దృష్టి..

- రాజన్న సిరిసిల్లా అఖిల్ మహాజన్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని దుమాల గ్రామం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్‌డైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.శనివారం రోజున విద్యార్థుల స్థితిగతులను తెలుసుకున్నారు.వారితో ముచ్చటిస్తూ యోగ,మెడిటేషన్ లాంటివి అలవర్చుకోవాలని అన్నారు.తరగతి గదులన్నిటిని కలియ తిరిగారు.ప్రతీ హాస్టల్‌లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కామన్‌డైట్ నిర్వహించిందని అన్నారు.గతంలో ఉన్న డైట్ చార్జీలు ఎనిమిది సంవత్సరాల తర్వాత 40శాతం ప్రస్థుత ప్రభుత్వం పెంచిందన్నారు.కాస్మొటిక్ చార్జీలను పదహారు సంవత్సరాల తర్వాత రెండు వందల శాతం పెంచిందన్నారు.పాఠశాలలో చదివే విద్యార్థుల ఎదుగుదల,ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందని అన్నారు.చిన్నప్పటి నుండే కష్టపడితే లక్ష్యం తొందరగా సాధించవచ్చని సూచించారు.తల్లితండ్రులకు మంచిపేరు తీసుకురావలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.యోగ,మెడిటేషన్ వంటివి అలవర్చుకుని,సోషల్‌మీడియాకు దూరంగాఉండాలని అన్నా రు.గంజయి లాంటి మత్తు పధార్థాలకు దూరంగా ఉండాలని భవిష్య త్‌ను పాడు చేసుకోవద్దని చెప్పారు.అనంతరం విద్యార్థులు తమ తల్లితండ్రులతో కలిసి ఎస్పీ అఖిల్‌మహజన్ భోజనం చేశారు, కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంజిత్ బేర్వల్,తహసీల్దార్ రాంచంద్రం,ఉపాధ్యాయ బృందం,ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్,ఎస్ఐ రమాకాంత్,విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం / ధర్మపురి :** గురుకులాలు, ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సోషల్ వెల్ఫేర్ పాఠశాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంపై హర్షిస్తూ శనివారం ధర్మపురిలోని మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల డిగ్రీ కళాశాలతో పాటు మగ్గిడి గురుకుల పాఠశాలలో విప్ చేతుల మీదుగా లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గురుకులాలు పాఠశాలల్లో విద్యార్థులకు భోజన విషయంలో మరిం త నాణ్యత పెంచాలని చార్జీలను పెంచారని, గతంలో ఎన్న డూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్ కాస్మోటిక్ పెంచడంపై హ ర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల బోజన విషయంలో పట్టించుకోలేకపోవ డంతో తీవ్ర ఇబ్బం దులు పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చిలు ముల లావణ్య, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, నాయకులు ఎస్. దినేష్ తదితరులు ఉన్నారు.

## క్రిస్మస్ శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/బోధన్:** క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జెండా ఊపి క్రిస్మస్ శాంతి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ క్రైస్తవ సోదరులు పట్టణంలోని అచన్‌పల్లి సీఎస్ఐ చర్చి నుంచి రాకాసిపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తాహర్ బిన్ హందాన్, పాస్టర్ సీఎస్ఐ చర్చ్, అంతయ్య చౌదరి, విన్సెంట్ థామస్, జ్యోతి రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులకు అండగా నిలవాలి

**ప్రజాపక్షం/తలమడుగు :** ఆర్థిక పరిస్థితులే కాకుండా అక్షరాస్యతలో వెనుకబడ్డ ఆదివాసులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తలమడుగు శాఖ స్పెషల్ ఆఫీసర్ కాడే స్వామి అన్నారు.శనివారం మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఆదివాసి గిరిజన స్కూల్ పిల్లలకు పదిహేను వేల రూపాయల విలువగల స్వెటర్లు స్కూల్ బ్యాగులు వృద్ధులకు దుపట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్రావు జగిత్యాల జిల్లా తాహాసిల్దార్ విశ్వంభర్ మాల సంక్షేమ సంఘం మాజీ మండల అధ్యక్షుడు నేతుల గంగన్న,తుడం దెబ్బ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమ్రా జ్ఞానేశ్వర్ పటేల్ మేస్రం నాగోరావు మహాజన్ ప్రసాద్ గటియా కోసే రావు,దేవారి తెలంగారావ్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు రవికాంత్ యాదవ్ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మినీ స్టేడియంలో శ్రీ చైతన్య స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డితో కలిసిపాల్గొని ఒలంపిక్ జెండా ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ది ఇబ్బందులు ఎదురైన ధృడంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం శారీరక ధృడత్వం లభిస్తుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సీటి ప్రారంభించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్మల స్వరూప తిరుపతి రెడ్డి, డైరెక్టర్ ఖమ్మం గణేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, పాఠశాల ఏజిఎం రాజు, నాయకులు గడ్డం నర్సయ్య, బాల రాజు, టోనీ, దేవరాజు, పాఠశాల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయుని ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవల్ని గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లడమే లక్ష్యం

### మృతుని కుటుంబానికి కోటి 25 లక్షల విడుదల




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** న్యాయసేవల్ని అట్టడుగు ప్రజల గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లటమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుందని జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. శనివారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ జస్టిస్ పద్మావతి అధ్యక్షనతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బ్యాంకు మేనేజర్లు, వివిధ వ్యాజ్యాల కక్షిదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ విడాకుల విషయం మినహా అన్ని రకాల వ్యాజ్యాలను పరిష్కరించుకోవచ్చునన్నారు. డిఎల్ఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించే లోక్ అదాలత్‌లు ప్రతి శనివారం ఉంటాయన్నారు. ఇట్టి లోక్‌అదాలత్‌లలో పరిష్కరించిన కేసులకు పై కోర్టులకు వెళ్లే అవకాశం ఉండదన్నారు. ఇట్టి లోకదాసుల వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా కలుగుతుందన్నారు. ఇట్టి లోక్ అదాలత్‌లలో చెక్‌బౌన్స్, లోన్ డిఫాల్ట్స్, ఆర్థికపరమైన ఒప్పందాలు తదితర అన్ని కేసులను పరిష్కరించుకోవచ్చునని 'రాజీ మార్గమే రాజ మార్గమని' అన్నారు. నేటి లోక్ అదాలత్‌తో విద్యుత్ శాఖ పని చేస్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్ పవర్ గజేందర్ బాన్సువాడలో పనిచేస్తూ 2023 సెప్టెంబర్ 9న నస్రూల్లాబాద్ గండి ప్రాంతంలో ఒక లారీ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురి కావటంతో మరణించారు. ఇట్టి కేసుకు సంబంధించి బాధితుల తరపు న్యాయవాది చిన్నగా యక్ వర్సెస్ ఇన్సూరెన్స్ కంపెనీలకు జిల్లా న్యాయమూర్తి మధ్య వ్యతిరేకం నిర్వహించి ఇట్టి కేసులో పవర్ గజేందర్ కుటుంబానికి ఒక కోటి 25 లక్షలను అందజేయటం జరిగింది. మృతులు పవర్ గజేందర్‌కు భార్య రాధిక ఒక పాప వార్షిక 14 సంవత్సరాలు, బాబు అభినవ్ 12 సంవత్సరాలు గల కుటుంబానికి ఒక కోటి 20 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డీసీపీ బస్వారెడ్డి, అదనపు కలెక్టర్, ట్రేనీఐపిఎస్ సాయికిరణ్, రెండవ తరగతి న్యాయమూర్తులు ఎస్‌బిఐ జోనల్ సీనియర్ మేనేజర్ మహేష్, ఆర్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్‌గౌడ్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, కక్షిదారులు, పారా లీగల్ వాలంటీర్లు జీవన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్‌తో విద్యార్థులకు మంచి ఆహారం






**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్‌తో విద్యార్థులకు మంచి ఆహారమందుతుందని ఉత్తమర మండల తహసీల్దార్ నాగార్జున అన్నారు. శనివరం ధరంపురి కాలనీలోని బాయ్స్ పాఠశాలలో నూతన డైట్ ప్లాన్ మెనూను ఉత్తమ మండల తహసీల్దార్ నాగార్జున ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ అరుణ్, కాంగ్రెస్ నాయకులు అశ్వక్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు మైనుద్దీన్, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఖుద్దూస్ జాఫర్, ఆర్ఎల్‌సి ప్రిన్సిపాల్ ఎండి.బషీరుద్దీన్‌లు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు తమ కళ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ మండల తహసీల్దార్ నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం హాస్టల్‌లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించటంతో విద్యార్థులకు మంచి ఆహారం అందుతుందన్నారు. తరగతి గదులు, లైబ్రరీ, వంటశాల, లాబోరేటరీతో పాటు టాయిలెట్లు సందర్శించానని కొన్ని టాయిలెట్లు పరిశుభ్రంగా లేవని, వాటితో అనారోగ్యం సమస్యలు వస్తాయని శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి తహసీల్దార్ నాగార్జున భోజనం చేశారు. భోజనం రుచికరంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్స్ సయ్యద్‌సజ్జాద్, ఖుద్దూస్, అబ్దుల్ ఫయాజ్, సయ్యద్ హమీద్ రజ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థికి మెనూ చార్జీ రూ.25/- అందిస్తేనే మెనూ ప్రకారం భోజనం సాధ్యం

### కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా చేయాలి ఏఐటియుసి




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా మహసభకు ముందుగా పాత కొత్త బస్టాండ్, తహసిల్ చౌరస్తా, అంగడి బజార్ మీదుగా ర్యాలీ తీసిన అనంతరం మహసభ జగిత్యాల పట్టణంలోని ఆత్మారాం ఫంక్షన్ హాలులో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అధ్యక్షతన జరిగింది. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా పాఠశాల వంట కార్మికుల బ్రతుకులు మారడం లేదు అన్నారు.మెనూ చార్జీలు పెంచకుండా రెండు కూరలు మూడు కోడిగుడ్లు అందించాలని విద్యాశాఖాధికారులు నిర్బంధం ప్రయోగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయిన సందర్భంలో నామమాత్రపు ధరలు ప్రభుత్వం చెల్లిస్తుంటే నాణ్యమైన భోజనం ఎలా అందిస్తారు అని ప్రశ్నించారు. ప్రభుత్వం రూ 5 చెల్లిస్తే ఒక్కో గ్రుడ్డు మీద మూడు రూపాయలు నష్టంతో వారానికి మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారో కలెక్టర్, డిఇఓ, సంబందిత అధికారులు ఆలోచన చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రకారం రూ,, 10 వేల వేతనం వెంటనే చెల్లించాలని, అలాగే వంట పథకాన్ని ప్రైవేటు పరం చేసే విధానాన్ని విరమించుకోవాలి అన్నారు. అలాగే సంవత్సర కాలంగా కోడిగుడ్ల బిల్లులు, అల్పాహారం బిల్లులు, 9, 10 తరగతుల విద్యార్థులకు సంబంధించిన బిల్లులు, అయిదు నెలలుగా వంట బిల్లులు, వేతనాలు రావడం లేదు అన్నారు. కనుక ప్రభుత్వం, అధికారులు వంట కార్మికులను వేదించకుండా మెనూ చార్జీలు పెంచాలని కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా చేసే వరకూ కోడిగుడ్లు అందించలేమని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు యం. లక్ష్మణ్, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుతారి రాములు, యం.డి ముఖ్రం, వెన్నె మహేష్, వంట కార్మికులు భాగ్యలక్ష్మి, పద్మ, సరస్వతి, శారద, హనుమంతు, అంకూస్, లక్ష్మి ,రాధ, సుజాత, శారద,యమున, గౌతమి,రాధ లత రాజు, హైభతీబేగం షంషీర్, గంగాదర్, భూనయ్య, ధశరథం, రజిత జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా విద్యార్థికి బహుమతి అందజేత..



**ప్రజాపక్షం/తానూర్ :** తానూర్ మండల కేంద్రానికి చెందిన జంజారే అమన్,ఇటీవలే మద్రాస్ ఐఐటీలో సివిల్ ఇంజనీరింగ్ లో సీటు సాధించిన సందర్భంగా (హైదరాబాద్ ) చిలుకూర్,లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం లాంచింగ్ ఆఫ్ న్యూ కామన్ డైట్ మెనూ ప్రోగ్రాం ప్రారంభోత్సవానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,విద్యార్థి జంజారే అమన్ కు (లెనోవో లాప్టాప్)ను అందజేశారు.ఈ కార్యక్రమంలో చిలుకూర్,స్థానిక ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,కలెక్టర్లు,గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మార్వో

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మండల కార్యాలయంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల స్థల పరిశీలన చేసిన ఎమ్మార్వో మోతీరాంచ,ఎంపీడీవో వెంకట రమేష్ లు స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలి

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చక్రపాణి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మ్యాన రవి, టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుమాల రామనాథ్ రెడ్డిలు సందర్శించి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రధాన డిమాండ్లు పే స్కేల్, జీవిత భీమా, హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నకిలీ నోట్ల దందాలో అసలు సూత్రదారులెవరు...




**ప్రజాపక్షం/బాన్సువాడ :** అక్రమ దందాలు చేసేందుకు వ్యాపారస్తులు పలు మార్గాలు ఎంచుకుంటు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా పెంచుకుంటూ సమాజంలో పెద్ద మనుషుల్లాగా చలామణి అవుతున్నారు. ఇటీవల బిచ్కుందలో నకిలీ నోట్ల వ్యవహారాన్ని పోలీసులు చాకచక్యంగా పట్టుకొని పలువురిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఇట్టి కేసులో బాన్సువాడ పట్టణానికి చెందిన వ్యక్తితో పాటు బిచ్కుందకు చెందిన వ్యాపారి నకిలీ నోట్లను చెలామణి చేసేందుకు పోలీసు తనిఖీల నుండి తప్పించుకునేందుకు మంచి మార్గంగా ప్రెస్ అనే అక్షరాలను తన కారుపై అంటించుకొని యథేచ్ఛగా వ్యాపారాన్ని సాగించినట్లు తెలిసింది. పోలీసులు వాహన తనిఖీలప్పుడు ప్రెస్, పోలీసు, ఆర్మీ, రాజకీయ నాయకుల పేర్లతో ఉన్న వాహనాలను తనిఖీ చేయకుండా వదిలి వేస్తుండడంతో అక్రమార్కులు ఈ మార్గాన్ని ఎంచుకొని సునాయాసంగా అక్రమ దందాలు చేస్తు సంపాదిస్తున్నారు. బాన్సువాడలో నకిలీ నోట్లకు సంబంధించిన వ్యవహారంపై సంబంధిత పోలీసు అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేసినట్లయితే పట్టణానికి చెందిన వ్యాపారస్తులతో పాటు మరికొంతమంది మీడియా ప్రతినిధులు కూడా ఈ నకిలీ నోట్ల వ్యవహారంలో ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రెస్ పేరిట అక్రమ దందా, భూకబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సాగిస్తు గత పదేళ్ళ క్రితం సామాన్యులుగా ఉన్న వ్యక్తులు నేడు రాజకీయ పలుకుబడితో పాటు ఆర్థికంగా బలోపేతమై సమాజంలో మాకు ఒక గుర్తింపు ఉందని ప్రభుత్వ కార్యాలయాల్లో హల్చల్ చేస్తు తమ పనులను చక్కబెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అక్రమ వ్యాపారాలు జరిపే వారిపై సంబంధిత అదికారులు పోలీసులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.